సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,12 జూలై 2024

గిరిజన రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యానవన మొక్కలు పెంచడం ద్వారా గిరిజన రైతులు అభివృద్ధి చెందాలని ముసురుమిల్లి ఎంపీటీసీ వంశీ కుంజం కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ వంశీ కుంజం తామరపల్లి, ఎం.బూరుగుబంద గ్రామాల్లో గిరిజన రైతులకు 100 కొబ్బరి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొబ్బరి మొక్కల పెంపకం, దిగుబడులు గురించి తెలియచేసారు. ఉద్యాన పరిశోధన కేంద్రం ద్వారా రైతులకు జీడిమామిడి మామిడి మొక్కలు, కూరగాయ విత్తనాలు అందించడం జరుగుతుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తామరపిల్లి గ్రామ సచివాలయం ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది. ఎం.బూరుగుబంద గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీటీసీ కుంజం వంశీ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చోడి వెంకన్న దొర, అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.భాస్కర్, గ్రామ రైతులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యపై ఆర్డి సమీక్ష

– గొల్లప్రోలులో రక్షిత మంచినీటి పథకం పరిశీలన

– ఎఇ ప్రభాకర్‌పై ఆగ్రహం

గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ : గొల్లప్రోలులో త్రాగునీటి సమస్యపై రాజమండ్రి మున్సిపల్ ఆర్డీ నరసింహారావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ సుధాకర్ గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, జనసేన నాయకులతో విడివిడిగా సమీక్ష నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలో గత కొద్దిరోజులుగా త్రాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడం, కుళాయిల ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతుండడంపై సమస్యను స్థానిక జనసేన నాయకులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన పవన్ సమస్యను పరిష్కరించి నివేదిక అందజేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం నుండి ఆదేశాలు రావడంతో ఆర్డీ నరసింహారావు ఎస్ఇ సుధాకర్ గొల్లప్రోలు చేరుకొని నగరపంచాయతీఅధికారులు,జనసేన నాయకుల తో మున్సిపల్ కార్యాలయంలో సమావేశమై సమస్యలపై చర్చించారు ఈసందర్భంగా పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ పదిరోజులుగా కుళాయిల ద్వారా త్రాగునీరు సరఫరా కావడం లేదని, కలుషిత నీరు కుళాయిల ద్వారా సరఫరా అవుతుందని అధికారులకు వివరించారు. అలాగే తరచూ మోటార్లు రిపేర్లు వస్తున్నాయంటూ 2, 3 రోజులకు ఒకసారి మాత్రమే నీరు ఇస్తున్నారని, సమయపాలన లేకుండా అర్ధరాత్రి సమయాల్లో కుళాయినీరు వదలడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాగే వీధిలైట్లు గత సంవత్సర కాలంగా వెలగడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన

అధికారులు రక్షిత మంచినీటి పథకాన్ని, స్థానిక ఈబీసీ కాలనీలోని ఓవర్ హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు గత 10 సంవత్సరాలుగా ట్యాంకు నిరుపయోగంగా వదిలివేసారని సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని, స్థానిక ఎఇ కనీసం పర్యవేక్షణ కూడా చేయకపోవడంతో ట్యాంకు చుట్టూ తుప్పలు పెరిగిపోయి మురికి కూపంగా ఈ ప్రాంతం తయారైందని అధికారులకు తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకును వినియోగంలోకి తీసుకువచ్చి తమ ప్రాంతంలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎస్ఈ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇమ్యూనిటీ హెల్త్ సూపర్ వైజర్ సౌజన్యను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ ఏఈ ప్రభాకరపై మండిపడ్డారు. మీపై చర్యలు తప్పవంటూ ఉన్నతాధికారులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుధాకర్ మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన 3 మోటార్ల రీవైండింగ్ కాలిపోయిందని దీనివల్ల త్రాగునీటిసరఫరాలోఅంతరాయం ఏర్పడిందని తెలిపారు.ప్రస్తుతం తాత్కాలికంగా రెండు మోటార్లను బిగించి త్రాగునీరు సరఫరా చేస్తున్నామని 2 రోజులలో మోటార్లు రిపేరు అవుతాయని అప్పటి నుంచి పూర్తిస్థాయిలో ప్రజలందరికీ నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ కాలం నుండి ఉన్న పైపులైన్లే కొనసాగుతుండడంతోలీకేజీలుఏర్పడిసమస్యలు తలెత్తుతున్నా యని, దశలవారీగా పైప్ లైన్‌లు మార్చవలసి ఉందని అన్నారు. త్వరలోనే పట్టణ పరిధిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆర్‌డి వెంట పబ్లిక్ హెల్త్ డిఇ హుస్సేన్, నగర పంచాయతీ మేనేజర్ రాంప్రసాద్, కౌన్సిలర్ గంధ్రేటి శ్రీరామచంద్రమూర్తి, జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడు, బలిరెడ్డి గంగబాబు, పర్లరాజా,బసా చిట్టిబాబు, మామిడాల సూరిబాబు, వినకొండ అమ్మాజీ, పిల్లా రమ్య జ్యోతి తదితరులు ఉన్నారు.

పి.ఆర్.కళాశాలలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

కాకినాడ,మేజర్‌న్యూస్: స్థానిక పిఠాపురం రాజా ప్రభుత్వ అటానమస్ కళాశాల, కాకినాడలో అర్థశాస్త్రం విభాగం వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినం ఘనంగా నిర్వించబడింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్.సంజీవ్ కుమార్ సభకి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆన్‌లైన్‌లో రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్.వో. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఐఎస్ఎస్ ఆర్.కిరణ్ కుమార్ దేశ మరియు రాష్ట్ర జనాభా విశ్లేషణ వివరించారు. సీనియర్ గణాంక అధికారులు బి.శ్రీనివాస్‌రావు మరియు జాయిస్ పిపిటి ప్రజంటేషన్ చేశారు. రంగారాయ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవి మాధవి జనాభా డివిడెండ్ గురించి వివరించారు. అదే కళాశాల ఉప ఆచార్యులు ఎన్ఎస్ఎస్: పివో డా॥ సౌమ్య డాక్టర్ విద్యార్థులతో సందేశాత్మక నాటిక ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి ముత్యాల వేంకటేశ్వరరావు, ఆర్ట్స్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కె.మనోజ్ కుమార్ రెడ్డికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ :నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.మనోజ్ కుమార్ రెడ్డి సిద్ధాంత వ్యాసం "ఆప్టిమల్ అలోకేషన్ ఆఫ్ యూనిఫైడ్ పవర్ ఫ్లో కంట్రోలర్ ఇన్ లార్జ్ స్కేల్ పవర్ ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్ టు మినిమైజ్ కాస్ట్ అండ్ పవర్ లాస్" జెఎన్ టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. కె.మనోజ్ కుమార్ రెడ్డి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూని వర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.ఆర్.శ్రీనివాసరావు మరియు సూరం పాలెంలోని ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా. ఎ.కైలాసరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

రైతు బజారులో రాయితీ బియ్యం, కందిపప్పు

– ప్రారంభించిన జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల బాబు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం రైతు బజారులో గురువారం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయితీ బియ్యం, కందిపప్పు స్టాల్‌ను కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు మరియు పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనామసూరి కిలో బహిరంగ మార్కెట్లో రూ.55 ఉండగా, రైతు బజార్‌లో రూ.49 (స్టీమ్డ్), సాధారణ రకం రూ.48కి విక్రయించడం జరుగుతుందని, అలాగే కందిపప్పు బహిరంగ మార్కెట్లో 185 ఉండగా, దీనిని రూ.160కే రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ అవకాశం వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, రైతుబజార్ ఎస్టేట్ అధికారి శివ, ఎంఎస్ఓ విజయకుమారి, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, కుంది మాణిక్యం, కడియం శ్రీను, పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఎస్టేట్ గుమస్తా యాళ్ళ వాసు, రైతు బజార్ వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

పరిమిత కుటుంబంతో ఆనంద జీవితం – డా॥ అడ్డాల

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రపంచ జనాభా దినోత్సవం సంధర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై 11న జరుపుకునే వార్షిక కార్యక్రమం అని, ఇది ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తోందని, ఈ కార్యక్రమం 1989లో యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం యొక్క పాలక మండలిచే స్థాపించబడింది అని తెలియజేశారు. ఇది జూలై 11, 1987న ఐదు బిలియన్ల ప్రజలకు ప్రపంచ జనాభా చేరిన సుమారు తేదీ అయిన ఫైవ్ బిలియన్ డేలో ప్రజల ఆసక్తి నుండి ప్రేరణ పొందిందన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం కుటుంబ నియంత్రణ యొక్క ప్రాముఖ్యత, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం మరియు మానవ హక్కులు వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. నానాటికి పెరుగుతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, జనాభా పెరుగుదల పరిణామాలు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏడాది జూలై 11వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవాన్ని" నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. జనాభా సమస్యలపై దృష్టి సారించడానికి మరియు అధిక జనాభా యొక్క ప్రతికూల ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారని జనాభా పెరుగుదల అనేక ప్రజారోగ్య సవాళ్లను కలిగిస్తున్నదని,, పర్యావరణ క్షీణతకు దారితీస్తుంది మరియు వనరులపై ఒత్తిడిని కలిగిస్తుందని చర్చను ప్రోత్సహించే మరియు పరిష్కారాలను కనుగొనే కీలకమైన సమస్యల గురించి అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం అని, పరిమిత కుటుంబం తో ఆనందకరమైన జీవితం సాధ్యపడుతుందని అన్నారు. కుటుంబ నియంత్రణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి మన దేశ సమగ్రత కి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డా. నాగేంద్ర, డా. చైతన్య, డా. సిరాజ్, ప్రజలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి తొలి మెట్టు ఉచిత ఉచిత విధానం

– సీఎం చిత్రపటానికి పాలాభాలాభిషేకం చేసిన భవన నిర్మాణ కార్మికులు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంతో రాష్ట్ర అభివృద్ధికి తొలిమెట్టని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానంపై గురువారం గ్లాస్ హౌస్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భవన నిర్మాణ మరియు సంబంధిత రంగాల్లో గత వైసిపి ప్రభుత్వం జగన్ యొక్క స్వలాభం కోసం సిమెంటు మరియు ఇసుక ధరలు విపరీతంగా పెంచడం వల్ల నిర్మాణరంగం కుదేలైందని, గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని, నేడు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసిందని, పేద బడుగు బలహీనవర్గాలు దిగువ మధ్యతరగతి మరియు మధ్యతరగతివారి సొంతఇంటికలనెరవేర్చాలని ఆశయంతో ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, మల్లాడి గంగాధరం, గ్రంధి బాబ్జి, బచ్చు శేఖర్, దంగేటి సతీష్, చింతలపూడి రవి, అమలకంటి బలరాం, నెల్లి రమణ, రెడ్డనం సత్తిబాబు, మరియు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం ఆర్టీసి డిపో వద్ద గురువారం ఎంప్లాయిస్ యూనియన్ 73 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిపో కార్యదర్శి యుబిఎం కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో తోలుత యూనియన్ జెండి ఆవిష్కరించి ప్రారంభించారు.

ఈసంధర్భంగా సీనియర్ నాయకులు ఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు హక్కుల పరిరక్షణకోసం అనేక పోరాటాలు నిర్వహించి, విజయాలను సాధించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్‌కే దక్కుతుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు దశాబ్దాలుగా పోరాడిన సంఘం ఎంప్లాయిస్ యూనియన్‌గా ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో నినిబాబు,గ్యేరేజీ చలం,ఎల్‌విఎస్ నారాయణ, పైడయ్య,గంగ,వీణం లోవరాజు,సిహెచ్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన "పిల్లి" దంపతులు



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కాకినాడ రూరల్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు కాకినాడ రూరల్‌కు సంబంధించి పలు అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గతంలో 2014-2019 తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభించి ప్రభుత్వం మారడంతో నిలిచిపోయిన కొన్ని ముఖ్యమైన పనులకు సంబంధించి ఒక నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అలాగే నియోజకవర్గంలో విజయరాయుడు పాలెం గ్రామానికి చెందిన కె.సూర్యప్రకాశ్ బ్రెయిన్ డెడ్ అవ్వడంతో వారి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం కోరామని అలాగే మరికొంతమందికి వైద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి కోరామన్నారు. రూరల్ నియోజకవర్గ పలు సమస్యలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే వీటిపై కార్యచరణ తెలుపుతామని అన్నారని పిల్లి దంపతులు అన్నారు.

కాకినాడ క్వారీ లారీలకు ఇసుక రవాణా అవకాశాలు కల్పించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత ఇసుక విధానాన్ని రవాణా చేసేందుకు గాను స్థానిక క్వారీ లారీ యజమానులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన క్వారీ లారీ యజమాలకు ప్రాధాన్యత కల్పించాలని కాకినాడ క్వారీ లారీ ఓనర్స్‌అసోసియేషన్ అధ్యక్షులు చోడిశెట్టి చక్రధర్, సెక్రటరీ ముమ్మిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఇసుక క్వారీల వద్ద లోడింగ్ చేసేందుకు చాలా సమయం పడుతుందని కాకినాడ క్వారీ లారీ ఓనర్స్‌అసోసియేషన్ అధ్యక్షులు చోడిశెట్టి చక్రధర్, సెక్రటరీ ముమ్మిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం గనులు భూగర్భ శాఖ అధికారులను కలిసి కోనసీమ జిల్లాలో ఇసుక రీచ్‌ల వద్ద లోడింగ్ ఇబ్బంది కలిగిస్తున్నారని తెలిపారు. అయితే అధికారులు ఆ రీచ్‌లు కోనసీమ పరిధిలోకి వస్తుందని తేల్చి చెప్పడంతో జిల్లా కలెక్టర్ వద్ద తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో కపిలేశ్వరం, కూళ్ళు, తాతపూడి, జొన్నాడ రీచ్ ల వద్ద ఇతర జిల్లాలకు చెందిన క్వారీ లారీలకు లోడింగ్ చేసేందుకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా కు సంబంధించిపెద్దాపురం వద్ద ఇసుక పాయింటును ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇసుక టన్ను ధర 655 రూపాయలు ఉండగా, అదే రీచ్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక పాయింట్లు వద్ద 250 రూపాయలకే టన్ను ఇసుక ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతో కోనసీమ ప్రాంతంలో ఇసుక పాయింట్లు వద్ద కాకినాడ జిల్లా క్వారీ లారీలకు లోడుకు వెళ్లినప్పటికీ అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. లోకల్ ఉండే క్వారీ లారీ మూడు నాలుగు ట్రిప్పులు వేయడం జరుగుతుందని, అయితే తమకు ఒక ట్రిప్పు కూడా అనుమతులు ఇచ్చేందుకు ఇబ్బందులు పెడుతున్నారు. తమకు రోజువారీ కిరాయిలు ఇతర ఖర్చులు అధికంగా అవుతున్నాయని, తక్షణ అధికారులు చర్యలు తీసుకుని తమ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ క్వారీ లారీ అసోసియేషన్ సభ్యులు కె.చక్రబాబు, జనరల్ సెక్రెటరీ టి.రాజు, తోట శ్రీను, టి.అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్, అయోధ్య రామపురం విద్యార్థులు ఐఐఐటికి ఎంపిక

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రతిష్ఠకరమైన ఐఐఐటికి తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు స్థానిక పి ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామ పురం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు.ఈ రోజు ప్రకటించిన ఫలితాల్లో పుప్పాల హరిణి,కొలబండి దివ్య శ్రీ శాంతి, శ్రీకాకుళం త్రిబుల్ ఐటికి,వానపల్లి మీనాక్షి ఒంగోల్ త్రి బుల్ ఐటికి ఎంపిక అయినట్లు తెలిపారు. తమ పాఠశాల నుండిముగ్గురు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తమ పాటశాల పిఎం శ్రీ పాఠశాల గాను,సిబిఎస్ఇ పాఠశాలగా ఎంపికైనట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులుతోటకూర సాయి రామకృష్ణ,మున్సిపల్ కమిషనర్ జే రామారావు,డివైయ ఓ .కే వెంకటేశ్వరరావు,ఎ యిఓలువై శివరామ కృష్ణయ్య,పి పుల్లయ్య,వార్డ్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు,పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద లాడ శ్రీనివాసరావు,స్కూల్ టీచర్లు జి గోవిందు,కేవివి సత్య నారాయణ తదితరులు అభినందించారు.

రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 24/23-ఇ1 తేది. 11.07.2024

ఇ ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

రామచంద్రపురం పురపాలక సంఘం నందు పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి 1 పనికి గాను రూ.4.80 లక్షల అంచనాలతో టెండర్లు పిలువబడినవి.

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ :
12-07-2024 ఉదయం గం॥ 10.00 ల నుండి.

టెండర్ బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ :
16-07-2024 సాయంత్రం గం॥ 4.00 వరకు.

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం// బి.శ్రీనివాసులు
కమీషనరు,
రామచంద్రపురం మున్సిపాలిటీ

పి.రాఘవయ్యకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.రాఘవయ్య సిద్ధాంత వ్యాసం "ఎ క్యాడ్ సిస్టమ్ ఎంప్లాయింగ్ డీప్ న్యూరల్ నెట్‌వర్క్ ఫర్ డయగ్నాజింగ్ న్యూరోలాజికల్ డిజార్డర్స్ (అల్జీమర్స్) యూజింగ్ బ్రెయిన్ మోర్ఫోమెట్రీ" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. పి.రాఘవయ్య తన సిద్ధాంత వ్యాసాన్ని తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా. ఎస్.వరదరాజన్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

యాచక వృద్ధురాలు మృతి

ఎటపాక, మేజర్ న్యూస్ : యాచక వృద్ధురాలు మృతి చెందిన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామ పరిధిలో ఓ జామాయిల్ తోటలో గురువారం చోటుచేసుకుంది. ఎటపాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ మహిళా యాచకురాలు గత కొంతకాలంగా బిక్షాటన చేపట్టేదని, ఆ వృద్ధురాలు భిక్షాటన చేపడుతూ జీవనం సాగించేది అని, ఆమె గత కొన్నిరోజుల నుంచి తిండి లేక మృతి చెందిందని, ఆమెకు సుమారు 60 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చు అని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం తెలుసుకున్న ఎటపాక ఎస్సై పార్థసారధి తన బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తెలంగాణా రాష్ట్రం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

జగన్నాధపురం ప్రాంతానికి ప్రత్యేక నీటి ప్రాజెక్టు

- ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచన
- కమిషనర్‌తో కలిసి అరట్లకట్ట సందర్శన

కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ జగన్నాధపురం ప్రాంత ప్రజలకు సమృద్ధిగా మంచినీరు అందించేందుకు ప్రత్యేక ప్రాజెక్ట్ కోసంప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అధికారులను కోరారు. గురువారం ఆయన కమిషనర్ జే.వెంకటరావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి అరట్లకట్ట జలాశయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి జగన్నాధపురం ప్రాంతానికి నేరుగా మంచినీటిని అందించేందుకు ఉన్న అవకాశాలు, ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ నేరుగా అరట్లకట్ట నుంచి మంచినీటి సరఫరా జరిగితే జగన్నాధపురం ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విక్టోరియా వాటర్ వర్క్స్ నుంచి జరిగే మంచినీటి సరఫరాలోని లోపాలను అధిగమించేందుకు ఈప్రాజెక్టు ఎంతో ఉపకరిస్తుందన్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన కమిషనర్ కు సూచించారు. నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచన మేరకు త్వరలోనే ప్రతిపాద నలు సిద్ధం చేస్తామన్నారు. మహాలక్ష్మి నగర్ ప్రాంతంలో ఫిల్టరేషన్ ప్లాంట్ నిర్మించేఉందని వివరించారు. జగన్నాధపురం ప్రాంతంలో ఉన్న 6 రిజర్వాయర్ల ద్వారా ప్రజలకు మెరుగైన, స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాకినాడ నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు తదితరులు ఉన్నారు.

నిల్వనీటినితొలగించండి.. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రజలకు సూచించారు. గురువారం ఆయన కమిషనర్ జే.వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి మహాలక్ష్మి నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ కుండీల్లో నిలవ నీరు ఉండడాన్ని గుర్తించారు. ఇలాంటి నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోకపోతే దోమలు వృద్ధి చెంది డెంగీ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ప్రజలను హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసుతుల కల్పనకు చర్యలు

- డిఇఓ పి.రమేష్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో ఫేజ్-2 ద్వారా మౌళిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. గురువారం పెద్దాపురంలో శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల నందు, పిఠాపురం డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డివిజన్‌లో గల 11 మండలాల పరిధిలో ఉన్న ఎంఇఓలకు, హైస్కూల్ హెచ్ఎంలకు స్కూల్ ఇంప్రూవ్‌మెంట్ ప్రొగ్రామ్ ఫేజ్-2 ద్వారా పాఠశాల నందు మౌళిక వసతుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిఇబి సెక్రటరీ ఎం.వెంకట్రావు, ఇంజనీరింగ్ డిఇ నాగేంద్ర, పెద్దాపురం ఎంఇఓలు వి.ఆర్.కె.చౌదరి, ఇ.ప్రభాకరశర్మ, డివిజన్‌లోని 11 మండలాల ఎంఇఓలు, హెచ్.ఎం.లు, తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనములో అంగన్వాడి కేంద్రం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంబటివారిపాలెంలో అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉండగా గత ప్రభుత్వ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శిథిలములో ఉన్న భవనం కూలగొట్టి కొత్త భవనం నిర్మిస్తామని చెప్పి ఇచ్చి గాలికి వదిలేశారు అప్పటి నుంచి సుమారు నాలుగు సంవత్సరముల నుండి అద్దె భవనంలో అంగన్వాడి కేంద్రం నిర్వహించుచున్నారు ఇప్పటికైనా శిథిలావస్థలో ఉన్న మొక్కలు మొలిసి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉన్నది బిల్డింగ్ కూలగొట్టి కొత్త భవన నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థులకు ఎంపిక

- పలువురు అభినందనలు

కొత్తపేట, మేజర్‌న్యూస్ : రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం గురువారం విడుదల చేసిన ఫలితాల్లో కొత్తపేట మండలం చప్పిడి వారిపాలెం హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. నూజివీడు ట్రిబుల్ ఐటీకు నూకపేయి నవనీత్,పప్పుల వెంకట పావని,ఒంగోలు ట్రిబుల్ ఐటీకు కాళ్ళకూరి చైతన్య పద్దులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణ శ్రీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎమ్.హరిప్రసాద్, కె.లీలాజెడ్పీటీసీ జి.రమాదేవి, పాఠశాల విద్యా కమిటి సభ్యులు,గ్రామ సర్పంచ్ రెడ్డి చంటి,ఎంపీటీసీ దూళి సూరిబాబు,ఎంపీటీసీ నేతల వెంకటలక్ష్మి వైస్ ప్రెసిడెంటు పల్లి దిలీప్ గ్రామపెద్దలు రెడ్డి రామకష్ణ,రెడ్డిమసేను, రెడ్డి తాతాజీ, ఎన్.రాజారత్నం,సూరవరపు సత్తిపండు పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది.ఎంపికైన విద్యార్థు లను అభినందించారు.

అడవి పంది దాడిలో గిరిజనుడికి తీవ్ర గాయాలు

- జిజిహెచ్‌కు తరలింపు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని మద్ది బందల గ్రామానికి చెందిన గిరిజనుడు జర్తా చిన్నబ్బాయి అడవి పంది దాడిలో తీవ్రంగా గాయపడగా కాకినాడ జిజిహెచ్‌కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

మండలం లోనిచిగిలింత పంచాయితీ మద్దిబందలు గ్రామానికి చెందిన జర్తా చిన్నబ్బాయి గురువారం ఎద్దులను మేప టానికి అడవి వెళ్ళగా అడవిపంది (పిల్లల తల్లి) చిన్నబ్బాయి పై దాడి చేసింది. ఈ దాడిలో చిన్నబ్బాయిదొర్లించి చేతికి తీవ్రగాయం అయ్యింది గట్టిగా కేకలు వెయ్యటంతో చుట్టుప్ర క్కల పొలాల్లో ఉన్న వాళ్ళు వచ్చి చేతికికట్టుకట్టి జడ్డంగీపీహెచ్ కి తరలించారు. వైద్యులు ప్రధమ చికిత్స అందించి కాకినాడ రిఫర్ చేయడం జరిగిందని వైద్యాధికారి నాగార్జున తెలిపారు.

నేడు శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం నిలిపివేత

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం ఆషాఢ మాసం జాతర మహోత్సవాలలో భాగంగా 11వ తేది రాత్రి శ్రీ మరిడమ్మ అమ్మవారి కుంభం వేయు సందర్భంగా 12వ తేది శుక్రవారం ఆలయ ద్వారాలు మూసివేయబడునని, కావున అమ్మవారి దర్శనం ఉండదని, (శ్రీ అమ్మవారి ఆలయ ద్వారములు తెరువబడవు) తిరిగి 13వతేది శనివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం శ్రీ అమ్మవారి పున:దర్శనం ఉదయం 9 గంటల నుండి ప్రారంభించబడునని, కావున భక్తులు గమనించవలసినదిగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం పర్యవసానాలపై అవగాహన సదస్సు

అల్లవరం,మేజర్‌న్యూస్ : బివిసి ఇంజినీరింగ్ కళాశాల ఓడలరేవులో అమలాపురం రూరల్ సిఐ పి.వీర బాబు మరియు అల్లవరం ఎస్సై జి.హరీష్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే అనర్థాలు, గంజాయి వాడడం వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు నిషేధంపై మరియు ఈవ్‌టీజింగ్ అరికట్టడం తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమలపురం రూరల్ సిఐ వీరబాబు మాట్లడుతూ డ్రగ్స్ తీసుకున్న వ్యక్తి ద్వారా సమాజానికి ఎంతో ప్రమాదమని, వారిపట్ల చాలా జాగ్రత వహించాలని సూచిస్తూ దేశం యొక్క అభివృద్ధి ఆ దేశంలోని యువత ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుదని అందువల్ల డ్రగ్స్‌కిబానిససైఅనారోగ్యానికి గురికాకూడ దని గుర్తుచేస్తూ వివిధ చట్టాలు - శిక్షలు గూర్చి వివరంగా తెలియజేసారు. అల్లవరం ఎస్సై జి.హరీష్ కుమార్ మట్లాడుతూ విద్యార్థులు ఇటీవల గంజాయి, కొకైన్ మొదలైన మత్తు పదార్థాలకు అలవాటుపడి వాటినుండి బయటపడలేక తీవ్రమైన శారీరక మానసిక రుగ్మతలకు లోనై వారి బంగారు భవిష్యత్తును పడుచేసుకుంటున్నారని కాబట్టి అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ చంద్రమౌళి వి.ఎస్.ఎ. మాట్లడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా సమాజ పరిస్థితులను అర్థం చేసుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. సమాజ హితవు కొరకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామనీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిపిఎస్, పోక్సో, సైబర్ నేరాల చట్టాలు మరియు శిక్షలు, రోడ్డు ప్రమాదాల నివారణ అంశాల గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్, మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో నిత్యావసర సరుకులు

- రైతుబజార్‌లలో తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు

కొత్తపేట, మేజర్ న్యూస్ : నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంచటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట, రావులపాలెం రైతు బజార్‌లలో తక్కువ ధరకి బియ్యం,కందిపప్పు విక్రయకేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి పేదలు ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లోకపోయారని గుర్తుచేశారు. ఆ ఇబ్బందులను తొలగించు కునేందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని తెలిపారు. వారి ఆశాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందులో భాగంగానే నిత్యావసర సరుకులైన బియ్యం,కందిపప్పు తక్కువ ధరలకు రైతు బజార్‌ల ద్వారా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మిభాస్కరరావు,ఆకుల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాస్,చిలువురి సతీష్ రాజు,గుత్తుల పట్టాభి రామయ్య, ధరణాల రామకృష్ణ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసలే డయేరియా టైం.. మా ఏఎన్ఎంలను మాకు కేటాయించండి.. మహాప్రభో..!

- ఏఎన్ఎంలు లేకపోవడంతో అన్నవరప్పాడు, మల్లేశ్వరం గ్రామస్తుల అవస్థలు

పెరవలి, మేజర్ న్యూస్ : అసలే డయేరియా, మలేరియా, డెంగ్యూ ఫీవర్ సీజన్ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పిహెచ్సిలు 24/7 అనగా షిఫ్టులు వేసుకుని అయినా సరే 24 గంటలు పని చేయాలని తాజాగా ప్రభుత్వ ఉత్తర్వులు కూడా ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితేతూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలానికి సంబంధించి రెండు పిహెచ్ సి లు ఉన్న సంగతి తెలిసిందే. పెరవలి, కానూరు పిహెచ్సి ల పరిధిలోని సిబ్బంది అందరూ వ్యాధుల సీజన్ కావడంతో నిరంతరంగా గ్రామాల్లో తిరుగుతూ వాటర్ ట్యాంకులు క్లీనింగ్ లు పరిశీలిస్తూ వాక్సినేషన్ చేస్తూ గ్రామాలలో వీధి వీధులు తిరుగుతూ ఉంటే పెరవలిమండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన సచివాలయం ఏఎన్ఎం డి. నీలిమ మల్లేశ్వరం గ్రామ సచివాలయానికి చెందిన ఏఎన్ఎం కే కుమారి లు డిప్యూటేషన్ పై రాజమండ్రి అర్బన్ లో ప్రస్తుతం పనిచేయటం జీతం మాత్రం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీసుకోవటం తో అన్నవరప్పాడు మల్లేశ్వరం గ్రామస్తులు వివిధ రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఒక ఏఎన్ఎం లేకపోతే గర్భిణీ స్త్రీలకు గానీ వివిధ రకాల అంటూ వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడడమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలన్నీ స్తంభించిపోయే ప్రమాదం ఉంది అని ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తమకు వెంటనే తమ ఏఎన్ఎం ను తమకు కేటాయించాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ గ్రామాల్లో పనిచేయుచున్న ఏఎన్ఎం గత వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పటి మంత్రి గారి ఆదేశాలతో వారిని డిప్యూటేషన్ పై రాజమండ్రి అర్బన్ కు వేసినరని అయితే తదుపరి చర్యల్లో భాగంగా ఆ డిప్యూటేషన్ రద్దుచేసి పెదవుల పిహెచ్సికి పంపవలసి ఉన్నప్పటికీ పంపలేదని దీనిపై అధికారులు గ్రామ నాయకులు వెంటనే కల్పించుకుని ఇరు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

సామాన్యులకు అందుబాటులో నిత్యావసర సరుకులు

- రైతుబజార్‌లలో తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు

కొత్తపేట, మేజర్ న్యూస్ : నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంచటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట, రావులపాలెం రైతు బజార్ లలో తక్కువ ధరకి బియ్యం,కందిపప్పు విక్రయకేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి పేదలు ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లోకపోయారని గుర్తుచేశారు. ఆ ఇబ్బందులను తొలగించుకునేందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని తెలిపారు. వారి ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందులో భాగంగానే నిత్యావసర సరుకులైన బియ్యం,కందిపప్పు తక్కువ ధరలకు రైతు బజార్ ల ద్వారా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మిభాస్కరరావు,ఆకుల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాస్,చిలువురి సతీష్ రాజు,గుత్తుల పట్టాభి రామయ్య, ధరణాల రామకృష్ణ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిబిసిలో గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభం

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణం 5 తూముల వద్దనుంచి ఉన్న పిఠాపురం బ్రాంచ్ కెనాల్ లో గుర్రపుడెక్క తొలగింపు పనులను గురువారం ప్రారంభించారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ పనులను ఇరిగేషన్ ఇఇ జి శేషగిరిరావు, వేణుగోపాల రైతుసంఘం కార్యదర్శి యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ లు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఇ మాట్లాడుతూ పిబిసి పరిధిలో చివరి రైతు వరకూ సాగునీరు అందించే విదజంగా సామర్లకోట నుంచి 12.75 కిలో మీటర్ల మేర గుర్రపుడెక్క తొలగింపు పనులు జేసిబి సహాయంతో చేపడుతున్నట్టు చెప్పారు. పనుల అంచనా విలువ రూ. 13.50 లక్షలు కాగా జిఎస్టీ ఇతర చార్జీలు పోనూ రూ. 13.50 లక్షలకు అగ్రిమెంట్ జరిగినట్టు ఆయన చెప్పారు. కాగా చాలా కాలం తరువాత పీబిసి లో గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపడుతుందటం పట్ల పీబిసి రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఇరిగేషన్ ఎ డబుల్యూ ఈ శివ కృష్ణ, రైతుసంఘం నాయకులు బసవ చక్రం తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం.. పశువుల ఆరోగ్యం జాగ్రత్త

- పశు వైద్యురాలు డా.అన్నపూర్ణ నాయుడు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : వర్షాకాలం సీజన్‌లో పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆనూరు పశువైద్యురాలు డా.అన్నపూర్ణ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ తొలకరి ప్రారంభం కాగానే పశు గ్రాశం లభ్యత వలన పశువులు ముఖ్యంగా జీవాలు అధికంగా మేయడం వలన జీర్ణ సమస్యలు వస్తాయని, దీనివలన చిటుకు వ్యాధి వ్యాప్తి చెంది జీవం చిటుకు వేసే సమయంలోనే మరణిస్తుందని, కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. అధిక ఉష్ణోగ్రత మరియు తేమ శాతం వలన పశువులలో ముఖ్యంగా గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుతుందని, ఆవు జాతి పశువలలో జబ్బవాపు వ్యాధి సోకుతుంది కావున పాడి రైతులు, గొర్రెల కాపరులు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఆమె సూచించారు. వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండి, జీవాలలో నీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పాడి పశువులలో గాలి కుంటు వ్యాధి ఆగష్టు, సెప్టెంబర్ నెలల సోకే అవకాశం ఉంటుంది కావున వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరిగా పశవులతో పాటు జీవాలకు కూడా వేయించాలని పశు వైద్యురాలు డా.అన్నపూర్ణ నాయుడు తెలిపారు. దోమల నివారణకు సాయంత్రం వేళ వేపాకు పొగ వేయించాలని, అలాగే తొలకరి ప్రారంభం కాగానే దూడలకు, జీవాలకు నట్టల నివారణ మందులు త్రాగించాలని, రైతులకు ఆమె సూచించారు.

ఎపిఎన్‌జిఓలోకి గెజిటెడ్ ఆఫీసర్లకు ఆహ్వానం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి ఎపి ఎన్‌జిఓ అసోసియేషన్ ఇప్పుడు తాజాగా ఎన్ఎ న్‌జిజిఓ అసోసియేషన్‌గా వచ్చిందని, పెద్దాపురం ఎపి ఎన్‌జిఓ అధ్యక్షులు డి.డి. సుబ్రహ్మణ్యం, సెక్రటరీ ప్రమోద్, అసోసియేషన్ ప్రెసి డెంట్ సిహెచ్.సత్య నారా యణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఎపిఎన్‌జిజిఓ అసోసియేషన్‌లో గెజిటెడ్ ఆఫీసర్లను ఆహ్వానం పలికారు. దీనిలో భాగంగా చాలా మంది గెజిటెడ్ ఆఫీసర్లను అసోసియేషన్‌లోకి తీసుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తపరిచారు.

ట్రిపుల్ ఐటికి అయిదుగురు విద్యార్థులు ఎంపిక

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రతిష్ఠకరమైన ట్రిపుల్ ఐటికి సామర్లకోట పట్టణ పరిధిలోని పలు పాఠశాలలకు చెందిన అయిదుగురు విద్యార్థులు ఎంపికైనట్టు మండల విద్యా శాఖధికారి వై శివరామ కృష్ణయ్య, బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణలు తెలిపారు. గురువారం సాయంత్రం వారు ఒక ప్రకటనలో తెలుపుతూ ఈ రోజు ప్రకటించిన ఫలితాల్లో బచ్చు ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు పుప్పాల హరిణి, కొలబండి దివ్యశ్రీ శాంతి, యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పిల్లా హర్షిని, జి ఎం ఎస్ పాఠశాల విద్యార్థి డి రవికుమార్‌లు శ్రీకాకుళం త్రిబుల్ ఐటి కి ఎంపికకాగా బచ్చు ఫౌండేషన్పాఠశాలకు చెందిన మరో విద్యార్థి వానపల్లి మీనాక్షి ఒంగోలు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్టు చెప్పారు. కాగా వీరిని ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జే రామారావు, డివైయిఓ కే వెంకటేశ్వరరావు, ఎంయిఓలు వై శివ రామ కృష్ణయ్య, పి పుల్లయ్య, వార్డ్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద లాడ శ్రీనివాసరావు, స్కూల్ టీచర్లు జి గోవిందు, కే వి వి సత్య నారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

ఎ.జయలక్ష్మికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎ.జయలక్ష్మి సిద్ధాంత వ్యాసం "మెటాహ్యూరిస్టిక్ ప్రాక్షనల్ కాల్యులస్ ఆప్టిమైజేషన్-బేస్డ్ డీప్ లెర్నింగ్ ఆల్గోరిథమ్ ఫర్ ఆర్టిఫ్యాక్ట్స్ రిమూవల్ ఫ్రం ఈఈజి సిగ్నల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది.

ఎ.జయలక్ష్మి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఆర్.మధు మరియు శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & మేనేజ్‌మెంట్ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.జి.సతీష్ కుమార్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

శ్రీ సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి గో సంరక్షణకు రూ.2,50,000లు విరాళం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు రూ.2,00,000లు మరియు గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.50,000లు చెక్కు రూపంలో అన్నదానం సూపర్డెంట్ కంచు మూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఓ విభాగం గణపతి పాల్గొన్నారు.

పనిచేయని సర్వర్లు

- నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు - ఇబ్బందుల్లో కక్షిదారులు

అనపర్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రధానమైన శాఖలో రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. నిరంతరం స్థిరాస్తుల క్రయ విక్రయాలు, గిఫ్ట్ డీడ్స్ తదితర దస్తావేజుల రిజిస్ట్రేషన్ నిమిత్తం ప్రజలు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆశ్రయించి, రిజిస్ట్రేషన్ అవసరమైన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటూ ఉంటారు. మంచి రోజుల్లో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు కక్షిదారులతో రద్దీగా ఉంటాయి. అయితే గురు వారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సర్వర్ పనిచేయక పోవడంతో రిజిస్ట్రేషన్ లు నిలిచిపోయాయి. కొత్త ప్రభుత్వ ఏర్పడిన తర్వాత సర్వర్ ప్రాబ్లం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం ఇదే ప్రథమం. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సర్వర్ పని చేయని కారణంగా రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో ప్రజలు సాయంత్రం వరకు కక్షిధారులు పడి గాపులు గాసి, నిరాశతో వెనుతిరిగారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, వృద్ధులు, రిజిస్ట్రేషన్ నిమిత్తం వచ్చిన ఇతర ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్లు సజావుగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సిఐ క్రిస్టోఫర్‌ని కలిసిన అమలాపురం వ్యాపారులు

అమలాపురం, మేజర్ న్యూస్ : అమలాపురం పట్టణ సిఐ కె.క్రిస్టోఫర్‌ని ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్, చిన్న చిన్న వ్యాపారస్థులు కలిశారు. గతంలో రాత్రి 11.00 గంటలకు వరకు వ్యాపారం చేసుకొనుట జరిగిందని, అదే విధంగా ఇప్పుడు కూడా రాత్రి11.00.గంటల వరుకు వ్యాపారం చేసుకొనుటకు వెసులు బాటు కల్పించమని కోరారు. ఈకార్యక్రమంలో ది అమలాపురం ఛాంబర్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్య వరప్రసాద్, సెక్రటరీ కొమ్మూరి వెంకటాచల ప్రసాద్,ముఖ్యసలహాదారులు నల్లా పవన్, చింతలపూడి సత్తిబాబు, వర్రే బాబి, గోకరకొండ గంగన్న స్వామి, వీరా తాతాజీ, పుల్లేశ్వరరావు, నల్లా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

14న వారాహి మహాపూర్ణాహుతి

కాకినాడ, మేజర్ న్యూస్ : వేదవిజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో వారాహి నవరాత్రుల సందర్భంగా ఈ నెల 14వ తేదీ ఉదయం 9.30 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందని డా.పుసులూరి ఫణిశర్మ తెలిపారు. ఈనెల 6తేదీ నుండి ప్రారంభమైన వారాహి నవరాత్రి పూజా మరియు హోమకార్యక్రమం 14వ తేదీ ఆదివారంతో పూర్తి అవుతుందని తెలిపారు. నగరప్రజలు అందరూ పాల్గొని అమ్మవారిఆశీస్సులు మరియు ప్రసాదం స్వీకరించాల్సిందిగా కొరారు.ఇతర వివరాల కోసం 9440490999లో సంప్రదిం చాల్సిందిగా కొరారు.

పెరవలి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

పెరవలి, మేజర్ న్యూస్ : జూలై 11వ తేదీ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది జూలై 11వ తేదీ గురువారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పెరవలిపిఎస్సి డాక్టర్ ఏ ఎస్ కృష్ణవేణి మాట్లాడుతూ తల్లి మరియు బిడ్డ శ్రేయస్ కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డ బిడ్డకు మధ్య అంతరం ఉండాలని ఉద్దేశం ఈ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాము అన్నారు.

ఈ సందర్భంగా కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారతదేశానికి కొత్త గుర్తింపు మరియు దంపతులకు గర్వకారణంగా ఉంటుందని ఆమె అన్నారు. కుటుంబ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రమణమూర్తి హెల్త్ సూపర్వైజర్ ఉంగట రాజేష్ బాబు అత్తిలి రాణి పబ్లిక్ కి హెల్త్ నర్స్ యేసు రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన వివిధ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గతంలో చేపట్టిన ఆర్బీకే, సచివాలయాలు, హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ నిర్మాణాల పురోగతి అదేవిధంగా సీసీ డ్రైన్లు, సీసీ రోడ్ల పనుల వివరాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో జిల్లాలో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏయే దశలలో ఉన్నాయో వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిం చారు. అదే విధంగా పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి వివిధ దశల్లో ఉన్న 11 డ్రైన్స్, 19 సీసీ రోడ్ల, 230 ప్రభుత్వ భవనాల పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. కొత్త పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, పంచాయతీ రాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంద్ర, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాసరావు, పెద్దాపురం డీఎల్డీవో కెఎన్వీ ప్రసాద్‌రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చాయ్ వాలా.. ఎమ్మెల్యే

- చాయ్ అమ్మి.. చిరు మహిళా వ్యాపారి చిపూరి విజయలక్ష్మికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సాయం
- స్వయంగా తానే టీ కాచి.. కస్టమర్లకు అమ్మి వచ్చిన మూడు వేల రూపాయలను మహిళకు అందించిన రాజానగరం ఎమ్మెల్యే

రాజానగరం, మేజర్ న్యూస్ : ఆ ప్రజా ప్రతినిధి.. చాయ్ వాలా అవతారం ఎత్తారు. రోడ్డు పక్కన టి అమ్ముకుని జీవనం సాగిస్తున్న ఒక చిరు మహిళా వ్యాపారి చిపూరి విజయలక్ష్మికి అండగా నిలిచారు. తాను ఒక శాసన సభ్యుడిగా ఎక్కడా అధికార దర్పం ప్రదర్శించకుండా సామాన్యుడిగా మారిపోయారు. నిరాడంబరతకు స్వచ్ఛమైన మనసుకు నిదర్శనంగా నిలిచారు. ఆయనే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. గురువారం లాలచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. రోడ్డు పక్కన టి అమ్ముకుంటూ జీవిస్తున్న ఓ చిరు మహిళ వ్యాపారి చిపూరి సూర్య విజయలక్ష్మి దగ్గరికి వెళ్లారు.ఆమె వ్యాపారం కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడే ఆ చిరు మహిళా వ్యాపారికి ఏదైనా సహాయం చేయాలనుకున్నారు. వెంటనే తాను ఎమ్మెల్యే అన్న విషయాన్ని కొంచెం సేపు పక్కన పెట్టి చాయ్ వాలా అవతారం ఎత్తారు. తానే స్వయంగా టీ కాచి వచ్చిన కస్టమర్లకు అమ్మారు. కాకపోతే సాధారణంగా ఆ చిరు మహిళా వ్యాపారి చిపూరి సూర్య విజయలక్ష్మి ఒక టీ ఖరీదు ఐదు రూపాయలు పెడితే ఒక సెలబ్రిటీ మాదిరిగా ఎమ్మెల్యే టీ కాచి అమ్మడంతో ఒక టీ ఖరీదు రూ.10 గా నిర్ణయించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వయంగా టీ కాచి అమ్మడంతో అక్కడ ఉన్న జనాలు ఆ టీ తాగేందుకు ఆసక్తి ప్రదర్శించారు.దీంతో కేవలం గంట వ్యవధిలోనే సుమారు మూడు వేల రూపాయలు టీ అమ్మడం ద్వారా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంపాదించారు. ఆ విధంగా ఒక చిరు వ్యాపారిగా మారి.. ఏమాత్రం భేషజాలకు తావివ్వకుండా ఒక సామాన్యుడిగా టీ కాచి అమ్మడం ద్వారా వచ్చిన 3000 రూపాయలను ఆ చిరు మహిళా వ్యాపారికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందించారు. దీంతో చిపూరి సూర్య విజయలక్ష్మి చాలా సంతోషించింది. ఎమ్మెల్యే బలరామకృష్ణకు సంతోషంతో ధన్యవాదాలు తెలిపింది. ఈ దృశ్యాలు లాలాచెరువు జంక్షన్‌లో ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేసాయి. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను ప్రజల మనిషిగా సామాన్యుల పాలిట నిజమైన నాయకుడిగా ఆవిష్కరించాయి.

ఆదిత్యలో 'ప్రపంచ జనాభా దినోత్సవం' సందర్భంగా వ్యాసరచన పోటీలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 11వ తేదీ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ & పి.జి కళాశాల డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ డైనమిక్స్ మరియు సామాజిక ఆర్థిక స్వరూపాన్ని రూపొందించడంలో జనాభా పెరుగుదల కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. వేగవంతమైన జనాభా పెరుగుదల వనరులను దెబ్బతీస్తుందని అన్నారు. అధిక జనాభా పేదరికాన్ని పెంచుతుంది. మరియు పర్యావరణ క్షీణతను పెంచుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఇటీవల ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం, జూలై 10, 2024 నాటికి ప్రస్తుత జనాభా 8,120,158,228. మానవ జనాభా పెరుగుదల భూమి వ్యవస్థపై వివిధ మార్గాల్లో ప్రభావం చూపుతుంది అని అన్నారు. చైనా మరియు భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా ఇప్పటికీ చెప్పుకుంటామన్నారు. ఈ సందర్భంగా అధిక జనాభా వలన కలిగే నష్టాలు పరిణామల గురించి తెలియపరిచే విధంగా తమ విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి, బహుమతుల ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళలు బాలికలకు చట్టాలపై అవగాహన.. ఐసిడిఎస్..

ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : మహిళలు బాలికలు చట్టాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ ప్రత్తిపాడు సెక్టార్ సిడిపివో విఎస్ లక్ష్మి సూచించారు.గురువారం ఏలేశ్వరం నగరపంచాయితీ, మండల ఫరిధిలోని భద్రవరం గ్రామాల్లో చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకకార్యక్రమం చేపట్టారు. సూపర్‌వైసర్ కె.సూర్యకుమారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పోలీస్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లతో పాటు అంగన్‌వాడి,ఆశావర్కర్లు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈసంధర్భంగా సిడిపివో లక్ష్మి మాట్లాడుతూ ప్రజలజీవనపరిమాణం మెరుగుపర్చడానికి ప్రధానమంత్రి మాతృత్వయోజన పథకం ద్వారా ఈనెల 8నుండి 12 వరకు మెటర్నటీ వారంగా ప్రకటించడం జరిగిందన్నారు.మహిళలకు సాధికారత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యంగా వారు చెప్పారు.అలాగే గర్భవతుకు మిషన్ శక్తిలో భాగంగా 100 రోజుల పాటు మండల స్థాయిలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మాతృత్వయోజన పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు 5000రూపాయలు నగదు అందజేయడం జరుగుతుందన్నారు.దీనికి 18 సంవత్సరాలు వయస్సు తప్పనిసరిగా ఉండాలన్నారు.గర్భిణీస్త్రీలను కాపాడాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని ,లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యానేరమన్నారు.ఈకార్యక్రమంలో జె.అన్నవరం సిహెచ్‌సి డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి పాల్గొని మహిళకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

నూతన ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి

- ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

పెరవలి, మేజర్‌న్యూస్ : నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు శాసన సభ్యులు వారి వారి నియోజకవర్గాల అభివృద్ధి కోసం అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. జూలై 11వ తేదీ గురువారం రాజమహేంద్రవరంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సమన్వయ కమిటీలో పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజముండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి,కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజముండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోర్లంట బుచ్చయ్య చౌదరి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ లు పాల్గొన్నారు. ఎలెక్షన్ తర్వాత నాయకులు అందరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేయాలని ప్రభుత్వ అధికారులు రూల్స్ డీవియేట్ కాకుండా ఉంటె అనేక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉంటాయని ఎమ్మెల్సీ వంక రవీంద్ర నాథ్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో ఎస్పీ , అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్ రేట్లలో రూ.10అదనం తగునా!!

- పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : పల్లె వెలుగు బస్సుల్లో అల్ట్రా బస్ వేరయా అన్నట్టుగా రూ.10 అదనపు ధర వసూలు చేయడం దోపిడీ చందంగా వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. కాకినాడ జగన్నాధపురం నుండి ద్రాక్షారామకు వెళ్ళే పల్లె వెలుగు బస్ రూ.30ల టికెట్ ధర వసూలు చేస్తుండగా అల్ట్రా పల్లె వెలుగు బస్‌లో రూ.40 వసూలు చేయడం తగదన్నారు. కొత్త బస్సు అయి నంత మాత్రాన అదనంగా పది రూపాయలు రుబాబుగా వసూలు చేస్తున్న విధానం సవరించాల్సిన అవసరం వుందని డిమాండ్ చేశారు. సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన పల్లెవెలుగులో జరుగు తున్న అడ్డగోలు దోపిడీని అరికట్టాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు.

ట్రిపుల్ ఐటీకి జడ్పీ హైస్కూల్ విద్యార్థినుల ఎంపిక

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. వి.వసుంధర, పండా ఆదిలక్ష్మిప్రియ అనే విద్యార్థినులు పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందటంతో త్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ తెలిపారు. త్రిపుల్ ఐటీకి ఎన్నికైన విద్యార్థినిలను ఉపాధ్యాయులు సుబ్బయ్య, నాగరాజు, రమేష్, భద్రయ్య, శ్రీనివాస్, రాజు, రత్తయ్య, స్వాతి, పెంటమ్మ, సుజాత అభినందించారు.

శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ వాస్తవ్యులు వై.రాధాకృష్ణ రూ.1,00,116 విరాళంగా దేవస్థానం ఏఈఓ దామోర్ల కృష్ణారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ స్వామీజీ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ఇండస్ట్రియల్ సబ్‌స్టేషన్‌కు, తద్వారా సబ్‌స్టేషన్‌కు వచ్చే 11 కెవి ఫామ్‌టెక్ ఫీడర్‌లో గల ఏరియాలలో ఏడిబి రోడ్డు, వాలుతిమ్మాపురం రోడ్డు, జంక్షన్, ఫేజ్-1 ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-3 ఇండస్ట్రియల్ ఏరియా, రిలయన్స్ జంక్షన్, ఆర్‌బి.కొత్తూరు అగ్రికల్చర్ లైన్ పరిసర ప్రాంతాలలో 33/11 కెవి మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి. ఎస్.ప్రభాకర్ తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

పవన్ కళ్యాణ్‌కు అడబాల కృతజ్ఞతలు

కాకినాడ, మేజర్ న్యూస్ : బోట్ క్లబ్ ఉద్యానవనంలో విషవృక్షాలైన కోనోకార్పస్, ఏడాకుల చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్న సందర్భంగా ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉదయం, సాయంత్రం వేళ వందలాదిమంది వాకింగ్ చేస్తుంటారని అన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ అధిక సంఖ్యలో ఆరోగ్యం కోసం వాకింగ్ చేస్తుంటారని అన్నారు.

ఈ వయసులో సహజంగానే రోగ నిరోధకశక్తి తగ్గుతుందని, ఆరోగ్యానికి బదులు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ చెట్ల పుప్పొడి గాలిలోకి కలిసి శ్వాస ద్వారా ఊపిరితిత్తులకు చేరితే ఆస్మా, కంటి జబ్బులు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. నగర పరిధిలో ఈ చెట్లను తొలగించమని పౌర సంక్షేమ సంఘం చేసిన విజ్ఞప్తి మేరకు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది వీటిని తొలగించడం పట్ల అడబాల కృతజ్ఞతలు తెలిపారు.